డీఎంహెచ్‌వో కళావతీబాయి

జిల్లా కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కళావతీబాయి

ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి

మహబూబాబాద్, మే 24 : జిల్లా వైద్యారోగ్య శాఖలో పని చేసే వైద్యులు, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందితో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం జిల్లాలో డ్రై డేపై అవగాహన కల్పించి, నిర్వహించేలా కృషి చేయాలని డీఎంహెచ్‌వో కళావతీబాయి సూచించారు. మహబూబాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేసే ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రజలు డ్రై డేను నిర్వహించేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మురుగునీటి గుంతలను పూడ్చివేయాలని, నీరు నిల్వ ఉన్న కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. తాగి పడేసిన కొబ్బరిబోండాలు, పాడైపోయిన టైర్లు వంటి వాటిని ఇళ్ల చుట్టుపక్కల ఉంచొద్దన్నారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. వాన కాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సాధారణ కాన్పులు చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుధీర్‌కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎంసీహెచ్‌ఈ తోట శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15లోపు రుణమాఫీ అసాధ్యం

- రేవంత్ పాలనను ప్రజలు ఛీకొడుతున్నారు
- మండలి ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్

తొర్రూరు/మహబూబాబాద్ రూరల్, మే 24: పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం ఎక్కడికి వెళితే ఆ ప్రాంత దేవుడిపై ఓట్లు పెట్టుకుని రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి రైతులను వంచించే ప్రయత్నం చేశాడని, ఆగస్టు 15లోపు రుణమాఫీ అసాధ్యమని మాజీమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తరపున శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో, మహబూబాబాద్ పట్టణం బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఈటల మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత తక్కువ కాలంలో ప్రజలతో ఛీత్కరించబడుతుందని ఎవరూ ఊహించలేదన్నారు. అడ్డదారిన కోట్లాది రూపాయల అనధికార ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తూ ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు కుమ్మరిస్తున్నట్లు సాక్షాత్తు దేశ ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడం తెలంగాణలో వారి పాలనకు అద్దం పట్టిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని, ఎన్నికలకు ముందు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటికి అమలు చేయలేదన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, ప్రభాకర్, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తొర్రూరుశాఖ అధ్యక్షుడు కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

తొర్రూరు: సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత రాజేందర్

గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

తొర్రూరు, మే 24 : డీడీలు కట్టిన గొల్ల కురుమలకు యూనిట్ మొత్తం నగదు బదిలీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండో విడుత కోసం కొందరు లబ్ధిదారులు అప్పులు చేసి మరీ డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పంపిణీ చేయడం లేదన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమలందరికీ గొర్రెల పంపిణీ మూడు నెలల్లో చేస్తామని పేర్కొన్నారని, నేటికీ పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ కట్టిన డీడీ డబ్బులు తిరిగి వా పస్ ఇస్తామనడం ఎంత వర కు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా డీడీలు పెండింగ్‌లో పెట్టి తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టడమే సరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులందరికీ యూనిట్ మొత్తం రూ.లక్షా75వేల నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపట్టడానికి వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు జమ్మల శ్రీను, చేను రామకృష్ణ, సర్వీ నాగరాజు, మురళి, ఐలయ్య, వెంకన్న, చేరాలు, మహేందర్, సంతోష్, రాజు, వీరయ్య పాల్గొన్నారు.

విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- సమీక్షలో ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

ఎమ్మెల్సీ ఎన్నికలపై ముఖ్యనేతలతో సమీక్షిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, పక్కన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, నాయకులు

మహబూబాబాద్, మే 24 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు, మేధావి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రాంచంద్రాపురం కాలనీలో పార్టీ ముఖ్య నేతలతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేసే వారిలో రాకేశ్‌రెడ్డి మాత్రమే సామాజిక స్పృహ కలిగిన నాయకుడని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు తీన్మార్ మల్లన్న, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి రాకేశ్‌రెడ్డికి సరితూగరని చెప్పారు. ఉద్యోగులు, మేధావులు, పట్టభద్రులు రాకేశ్‌రెడ్డి వైపే చూస్తున్నారని, వారందరూ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికే ఓటు వేసేలా చూడాలన్నారు. గుడ్డిలో మెల్ల అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఓటు నోటు కేసులో నిందితుడైన రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఏదో చేస్తారని నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలు ఆరు నెలలు తిరగకముందే కాంగ్రెస్‌ను మట్టుబెట్టాలని చూస్తున్నారని గుర్తు చేశారు. పట్టభద్రులంతా రాకేశ్‌రెడ్డికే ఓటు వేసేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మహబూబాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్, జడ్పీ చైర్‌పర్సన్ అంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ప్రధాన కార్యదర్శి గోగుల రాజు, యూత్ పట్టణ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మార్నేని రఘు, కిరణ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పాలిసెట్ ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్, మే 24 : పాలిటెక్నికల్ డిప్లొమా కోర్సుల ప్రవేశ పరీక్ష శుక్రవారం పట్టణంలోని ఆరు సెంటర్లలో ప్రశాంతం ముగిసినట్లు వరంగల్ మహిళా పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. ఆరు సెంటర్లలో 1,429 మంది పరీక్ష రాశారని, 180 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

గ్యాస్ లీక్.. ఇల్లు దగ్ధం

పెద్దవంగర, మే 24 : గ్యాస్ లీకై మంటలు ఎగిసిపడి ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని చిన్నవంగర గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యాసారపు మల్లయ్య ఇంట్లో ఉదయం ఒక్కసారిగా గ్యాస్ లీకై పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఇంట్లోని వస్తువులు, దుస్తులు, బియ్యం, రూ.50 వేల నగదు, ఆధార్, భూమి పట్టాపుస్తకాలు మంటల్లో కాలి బూడిదయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చిన్నగూడూరు, మే 24 : రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం ఫకీరాతండాకు చెందిన భూక్యా నెహ్రూ తన అత్తగారి ఊరు కురవి మండలం రేకులతండాకు తన భార్య పద్మ, కుమారుడు హరికృష్ణతో కలిసి వెళ్లాడు. రాత్రి తిరిగి తమ స్వగ్రామం వస్తుండగా మండల కేంద్రం శివారు సబ్‌స్టేషన్ వద్ద గేదె అడ్డుగా రావడంతో బైక్ అదుపు తప్పి కిందపడిపోయారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు తరలించారు.

ఇరిగేషన్ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బయ్యారం, మే 24: బయ్యారం శివారు దామరి చెరువులో పడి ఇటీవల మృతి చెందిన జినక గౌతమ్(14) తండ్రి లక్ష్మీనారాయణ ఇరిగేషన్ అధికారులపై గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రైవేటు వ్యక్తులు గతేడాది దామరి చెరువులో మొరం తవ్వి పెద్ద గుంతలు తీశారని, ఈత కోసం వెళ్లిన తన కొడుకు చావుకు వారే కారణమని తెలిపాడు. అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

ఉద్యోగాలిచ్చామనే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- బ్లాక్‌మెయిలర్ మల్లన్నను గెలిపిస్తే అథోగతే..
- పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మీనర్సింమారావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మీనర్సింహారావు

పెద్దవంగర, మే 24 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నోటిఫికేషన్‌లే లేవు.. ఉద్యోగాలిచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి చెల్మడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్యనాయకులు, పట్టభద్రులతో వరంగల్– నల్లగొండ– ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులపై రేవంత్‌రెడ్డి సర్కారు కక్ష పూరితంగా ఉందని, కేసీఆర్ ప్రభుత్వంలో టెట్ దరఖాస్తుకు రూ.200 ఉంటే.., ఇప్పుడు రూ.2000 చేసి నిరుద్యోగులపై భారం మోపిందన్నారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి, ఇప్పటి వరకు కొత్త నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటేస్తే అథోగతేనన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, వెంకట్రామయ్య, శ్రీనివాస్, వీరన్నయాదవ్, పటేల్‌నాయక్, యాకన్న, రవి, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

30 వరకు పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

దంతాలపల్లి: బీరిశెట్టిగూడెం పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో నర్మద

దంతాలపల్లి, మే 24 : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జడ్పీ సీఈవో నర్మద అన్నారు. శుక్రవారం మండలంలోని బీరిశెట్టిగూడెం, పంతులు తండా, తూర్పుతండా, రామవరం గ్రామాల పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఈ నెల30 వరకు పూర్తి చేయాలన్నారు. అనంతరం దంతాలపల్లిలో యూనిఫామ్స్ కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం విద్యార్థుల యూనిఫాంలు కుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీవో అప్సర్‌పాషా, ఆర్ అండ్‌బీ డీఈ శ్యాంసంగ్, ఏఈ సందీప్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

నర్సింహులపేట : అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఈవో నర్మద సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పాఠశాల పనులను పరిశీలించి మాట్లాడారు. జూన్ 10 లోపు పాఠశాలల్లో పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. పనులు మొదలు పెట్టని హెచ్‌ఎంలపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీను, ఎంపీవో సోంలాల్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, మే 24 : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయని, పట్టణంలో 4 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్ అధికారి సత్యనారాయణ తెలిపారు. మొదటి రోజు అన్ని కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 703 మందికి గాను 658 మంది హాజరు కాగా, 45మంది గైర్హాజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో 195 మందికి 167 మంది పరీక్ష రాసినట్లు తెలిపారు.

రాకేశ్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డితో మండల అధ్యక్షుడు రామకృష్ణ

దంతాలపల్లి, మే 24: పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ కోరారు. శుక్రవారం స్థానిక యువతతో కలిసి ఆయన పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు, నిజాయితీ పరుడైన రాకేశ్‌రెడ్డి గెలిస్తేనే నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తాడని అన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ

కురవి, మే 24: వ్యవసాయ కార్మిక హక్కులను బీజేపీ పాలకులు కాలరాస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య అన్నారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలోని బూడిదకుంట చెరువులో జరుగుతున్న ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. పని దినాలు వంద రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని, రోజు వారీ కూలీ రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించి, అనేక సవరణలు చేసి నిర్వీర్యం చేసిందన్నారు. మే 20 నుంచి జూన్ 9వ తేదీ వరకు ఉపాధి రక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కట్ల కిష్టయ్య, ఆకుల బాలయ్య, యశోద, కొత్త శ్రీనివాస్, రజిని, కొనతం వీరన్న, ఉమ, కవిత, లింగన్న పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి వీరయ్య

మోదీ విదేశాంగ విధానంతో భవిష్యత్‌కు నష్టం

దంతాలపల్లి, మే 24: ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం భారత భవిష్యత్‌కు తీరని నష్టం కలిగిస్తుందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కేంద్ర నాయకులు రంగయ్య, రమ అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతుల్లో శుక్రవారం వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో కొనసాగుతున్న ధనిక, పేద అంతరాలకు కమ్యూనిస్టు సిద్ధాంతం పరిష్కారం చూపుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాకర్, జగ్గన్న, చంద్రన్న, కొత్తపల్లి రవి, వీరన్న, సూర్యం, రాజేశ్వర్‌రెడ్డి, రాములు, వెంకటేశ్వర్లు, సత్యం, పాపారావు, యాకన్న, నవీన్, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న రంగయ్య

స్నేహితుడి కుటుంబానికి సాయం

పెద్దవంగర, మే 24 : మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి నవీన్ ఇటీవల మృతి చెందారు. డిగ్రీ స్నేహితులు శుక్రవారం అతడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రూ.11వేల ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితులు అనుమాండ్ల ప్రవీణ్‌రెడ్డి, బొమ్మెర యాకాంబ్రం, కక్కర్ల రాజశేఖర్, మెడుదుల అశోక్, మచ్చ సతీశ్, శీలం భాస్కర్, యాకన్న పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న పృథ్వీరాజ్, స్నేహితులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★డయాలిసిస్ టెక్నిషియన్స్, OT– టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

శుభవార్త

★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

HOUSE FOR SALE

★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.అ.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర॥ 9490421153, 9652979107
KMM_11663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

కురవి, బలపాల పీహెచ్‌సీల్లో తనిఖీ

కురవి, మే 24 : కురవి, బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష తనిఖీ చేశారు. దవాఖాన నిర్వహణ రికార్డులు, ప్రసూతి గదిని పరిశీలించారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ప్రై డే డ్రై డేపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో డాక్టర్ కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, కురవి పీహెచ్‌సీ వైద్యాధికారిణి విరాజిత, బలపాల వైద్యాధికారిణి స్రవంతి, పీడీఎం భార్గవి, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, హెచ్‌ఈవోలు సత్యనారాయణ, గౌస్, సూపర్‌వైజర్ యేసు మణి, ఫార్మాసిస్ట్ బాబూరావు, స్టాఫ్ నర్సులు నాగమణి, సృజన, సిబ్బంది పాల్గొన్నారు.

పడమటిగూడెంలో మాట్లాడుతున్న ఏవో మంజుఖాన్

విత్తన ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

నర్సింహులపేట, మే 24 : విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో మంజుఖాన్ సూచించారు. మండలంలోని పడమటిగూడెం, గ్యామతండాలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లేబల్, ప్యాక్ లేని లూజు విత్తనాలు రైతులు కొనొద్దన్నారు. లైసెన్స్ పొందిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు తీసుకోవాలని, ప్యాకెట్‌పై లాట్ నంబర్, బ్యాచ్ నంబర్, ఎమ్మార్పీ, గడువు తేదీని చూసుకోవాలని, రసీదు తప్పకుండా తీసుకోవాలన్నారు. పంట కాలం పూర్తయ్యే వరకు రసీదును జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

వైద్యశాలల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి

జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

మహబూబాబాద్, మే 24 : ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాలను పెంచేందుకు వైద్యులు కృషి చేయాలని జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా దవాఖానలో గైనకాలజిస్టులు, తెలంగాణ వైద్యవిధాన పరిషత్ సూపరింటెండెంట్లు, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం అధికారులతో సాధారణ ప్రసవాలపై ఆయన సమీక్షించి మాట్లాడారు. అన్ని శాఖల వైద్యులు సమన్వయంతో పని చేసి సాధారణ ప్రసవాల్లో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉంచాలన్నారు. జిల్లా దవాఖానల సమన్వయకర్త డాక్టర్ వెంకట్రాములు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోని సిబ్బంది మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులకు కౌన్సెలింగ్ ఇచ్చి నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్టు తెలిపారు. ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ బిందుశ్రీ మాట్లాడుతూ... గర్భిణులను తీసుకొచ్చే ఆశ కార్యకర్తలకు ప్రభుత్వ దవాఖానలో మంచి సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనివల్ల వారు ఎక్కువ సమయం గర్భిణుల కోసం కేటాయించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి(డీఎంహెచ్‌వో) కళావతీబాయి, గూడూరు, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపరింటెండెంట్లు డాక్టర్ వీరన్న, డాక్టర్ చింత రమేశ్, అంబరీష, సుధీర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శ్రీవిద్య, దీప్తి, కరుణాకర్, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యులతో సాధారణ ప్రసవాలపై సమీక్షిస్తున్న జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

కురవి రేషన్ డీలర్ల కమిటీ ఎన్నిక

కురవి, మే 24 : కురవి మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రుద్రారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బదావత్ రాజు, కోశాధికారి బాదె ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గోనెల వెంకన్న, బదావత్ రవి, సహాయ కార్యదర్శులుగా దేవకమ్మ, దీపక్ గౌడ్, గౌరవ సలహాదారుడిగా మాలె గురులింగం, కార్యవర్గ సభ్యులు బాబూరావు, అరుణ, జలీల్, శ్రీనివాస్, ఉప్పలయ్య, అసోసియ